క్లుప్తంగా

అవయవదానంపై అవగాహన ఉండాలి



మాట్లాడుతున్న జేఎన్టీయూ ప్రిన్సిపాల్

రామగిరి: ప్రతి విద్యార్థి నేత్రదానం, అవయవ దానంపై అవగాహన కలిగి ఉండాలని ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్‌రెడ్డి అన్నారు. గురువారం ప్రపంచ దృష్టి దినోత్సవాన్ని పురస్కరించుకొని జేఎన్టీయూ కళాశాలలో సదాశయ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ కమాన్‌పూర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నేత్రదానం, అవయవదానంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈఈఈ విభాగ అధిపతి ఆర్.దుర్గారావ్, పీడీ పింగిలి కృష్ణారెడ్డి, సదాశయ ఫౌండేషన్ సభ్యులు నూక రమేశ్, లింగమూర్తి, లయన్స్ క్లబ్ కార్యదర్శి శంకర్ పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలకు కంప్యూటర్ అందజేత



కమాన్‌పూర్: మండలంలోని గుండారం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు కంప్యూటర్‌తో పాటు ప్రింటర్‌ను అందజేయడం అభినందనీయమని కళాశాల ప్రిన్సిపాల్ సునంద అన్నారు. ఇదే కళాశాలలో అధ్యాపకులుగా పని చేస్తున్న కొందరిని ప్రభుత్వం ఇటీవల రెగ్యులర్‌గా చేయడంతో వారు కళాశాలకు కంప్యూటర్‌తో పాటు కలర్ ప్రింటర్‌ను అందజేశారు. తిక్క రమేశ్, జాలిగాం రమేశ్, బాబురావు, వంశీ, రూపారాణి, సంజీవ్, హేమచందర్, సురేశ్, వసీమ, శేఖర్, కృష్ణమోహన్ రావు, నగేష్ పాల్గొన్నారు.

కళాశాలలో ఫ్రెషర్స్ డే



గోదావరిఖనిటౌన్: పట్టణంలోని శారదానగర్‌లోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో గురువారం ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు చేసిన నృత్యాలు అందరినీ ఆకర్షించాయి. కళాశాల ప్రిన్సిపాల్ కటకం అంజయ్య, అధ్యాపకులు రజిత, విజయ, రమేశ్, సంపత్, రాజేందర్, నరేశ్, సంతోషి, స్వప్న, వరలక్ష్మి, రఘు, రామకృష్ణ, కవిత, సుమలత, శార్వాణి, ప్రశాంతి, స్వామి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

శౌర్య జాగరణ్ యాత్ర



పెద్దపల్లిరూరల్: దేశంకోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల త్యాగాలను భావి తరాలకు వివరించి, వారిలో దేశభక్తిని పెంచేందుకు శౌర్య జాగరణ్‌యాత్ర చేపట్టినట్టు బజరంగ్‌దళ్ జాతీయ సహ కార్యదర్శి సత్యం అన్నారు. గురువారం పట్టణానికి చేరిన యాత్రలో నాయకులు రవీందర్, సత్యంజీ, డాక్టర్ స్వరూప్‌కిరణ్‌గౌడ్, మహేందర్, శ్రావణ్, శివంగారి సతీశ్ పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీల విజేత కొలనూర్



పీఈటీతో కొలనూర్ విద్యార్థినులు

ఓదెల: గర్రెపల్లిలో నిర్వహించిన జోనల్‌స్థాయి వాలీబాల్ పోటీల్లో బాలురు, బాలికల విభాగాల్లో మండలంలోని కొలనూర్ హైస్కూల్ విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారు. గురువారం జరిగిన పోటీల్లో అథ్లెటిక్స్ విభాగంలో రెండు బంగారు పతకాలు, నాలుగు వెండి పతకాలను కైవసం చేసుకున్నారు. జోనల్ స్థాయి పోటీల్లో విజేతలుగా నిలిచిన బాలురు, బాలికలను హైస్కూలు ప్రధానోపాధ్యాయుడు యేసుదాసు, పీఈటీ ప్రణయ్, గ్రామస్తులు అభినందించారు.

బతుకమ్మ ఆడేందుకు స్థలం చదును

సుల్తానాబాద్: పట్టణంలో పలు కాలనీల్లో చిన్న బతుకమ్మ ఆడుకునేందుకు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్‌గౌడ్ ఆదేశాల మేరకు ప్రత్యేక అధికారులు స్థలాలను శుభ్రం చేయించారు. మహిళలకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

సమస్యలు పరిష్కరించండి

- అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి
- ఎంపీపీ బాలాజీరావు



మాట్లాడుతున్న ఎంపీపీ బాలాజీరావు

సుల్తానాబాద్: గ్రామాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి సమస్యలు పరిష్కరించాలని ఎంపీపీ బాలాజీరావు సూచించారు. గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ సమావేశం మందిరంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. గర్రెపల్లి పీహెచ్‌సీలో ఎలాంటి సేవలు అందిస్తున్నారో ప్రజలకు వివరించాలన్నారు. కనుకుల గ్రామంలో పైప్‌లైన్ పనులు పెండింగ్‌లో ఉన్నాయని, వెంటనే పూర్తి చేయాలని ఎంపీటీసీ లక్ష్మి అధికారులకు కోరారు. ఎస్సారెస్పీ కాలువల ద్వారా మియాపూర్ గ్రామానికి సాగునీరు రావడంలేదని కాలువ నీరు వచ్చేలా చూడాలని ఎంపీటీసీ పక్కీర్‌యాదవ్ ఇరిగేషన్ అధికారులను కోరారు. డాక్టర్, ఏఎన్ఎంలు అందుబాటులో ఉండడం లేదని సభ దృష్టికి తీసుకొచ్చారు. కదంబాపూర్‌లో సీఏలు మహిళా సంఘాలకు లెక్కలు చూపకపోవడంతో ఇబ్బందులు వస్తున్నాయని వారిపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని సర్పంచ్ సురేఖ కోరారు. అల్లిపూర్, రేగడిమద్దికుంట మీదుగా రెగ్యులర్‌గా ఆర్టీసీ బస్సు నడిపేలా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజాప్రతినిధులు కోరారు. అభయహస్తం డబ్బులు చెల్లించి ఎప్పుడు వస్తాయో అని ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొందని, అధికారులు వాటిని లబ్ధిదారులకు చేరేలా చూడాలని గట్టెపల్లి సర్పంచ్ అరుణ జ్యోతి కోరారు. గర్రెపల్లిలో పైప్‌లైన్ ధ్వంసమైందని అధికారులకు చెప్పినా పట్టించుకోవడంలేదని ఎంపీటీసీ పులి అనూష సభా దృష్టికి తీసుకువచ్చారు. దుబ్బపల్లికి ఎస్సారెస్పీ కాలువ నీరు బంద్ చేసేలా చూడాలని పంటలు చేతికి వచ్చిన తర్వాత నీరు రావడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని సర్పంచ్ పవన్ కుమార్ తెలిపారు. గొల్లపల్లిలో టీబీ వ్యాధిగ్రస్తులకు మందులు ఇవ్వడం లేదని ఎంపీటీసీ గట్టు శ్రీనివాస్ తెలిపారు. ఎంపీడీవో శశికళ, ఎంపీవో పాయజ్ అలీ, అధికారులు పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి



భార్య పుష్పలత..



బజ్జీ వేస్తూ ప్రచారం చేస్తున్న కొడుకు ప్రశాంత్

కుటుంబ ప్రచార చిత్రమ్

- సకుటుంబ సపరివార సమేతంగా..
- ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి కోసం కుటుంబ సభ్యుల ప్రచారం

సాక్షి, పెద్దపల్లి: ఎన్నికలు వచ్చాయంటే పోటీ చేసే నేతలు, కార్యకర్తలతో సందడిగా మారుతుంది. పాదయాత్రలు, ర్యాలీలు, సభలు, సమావేశాలతో ప్రచారాన్ని హోరెత్తిస్తారు. అయినా కొన్ని సందర్భాల్లో ప్రతీ ఓటరును, ప్రతీ గడపను కలిసే పరిస్థితి సాధ్యం కాదు. దీంతో తమ కుటుంబ సభ్యులతో అభ్యర్థులు ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. బీఆర్ఎస్ పెద్దపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి ఒకవైపు ప్రచారం నిర్వహిస్తుండగా, ఆయనకు మద్దతుగా కోడలు మున్సిపల్ చైర్‌పర్సన్ మమతారెడ్డి, కొడుకు దాసరి ప్రశాంత్, భార్య పుష్పలత రోజుకో మండలంలో పర్యటిస్తూ ప్రచారం చేస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. దాసరి గెలుపుకోసం సకుటుంబ సపరివార సమేతంగా సాగుతున్న ఎన్నికల ప్రచారం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.



కోడలు మమతారెడ్డి..

ముందస్తు బతుకమ్మ వేడుకలు



జ్యోతినగర్: విశ్వభారతి విద్యాసంస్థలో..



జూలపల్లి: బాలికల ఉన్నత పాఠశాలలో..



సుల్తానాబాద్‌రూరల్: మోడల్‌స్కూల్‌లో..



రామగుండం: బతుకమ్మతో విద్యార్థులు, టీచర్లు



పాలకుర్తి: యూనివర్సల్ పాఠశాలలో..



ముత్తారం కేజీబీవీలో..

గోదావరిఖని/గోదావరిఖనిటౌన్/సుల్తానాబాద్/సుల్తానాబాద్‌రూరల్/జ్యోతినగర్/పాలకుర్తి/ముత్తారం/రామగుండం/జూలపల్లి: జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, మోడల్ స్కూళ్లు, ప్రయివేటు పాఠశాలల్లో గురువారం ముందస్తుగా బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. తీరొక్క పూలతో బతుకమ్మ పేర్చి ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆటపాటలతో అలరించారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న సీఐ, ఎస్సైలు

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని పోలింగ్ కేంద్రాలను రామగుండం సీఐ యేరుకొండ చంద్రశేఖర్‌గౌడ్, ఎస్సై బోగె సంతోష్‌కుమార్ గురువారం సందర్శించారు. మండలంలో 16 గ్రామ పంచాయతీల పరిధిలో 27 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు వెల్లడించారు. కేంద్రాలలో వాష్‌రూమ్స్, ర్యాంపులు, తాగునీరు, విద్యుత్ సౌకర్యం, భద్రత తదితర అంశాలను పరిశీలించారు. నవంబర్ 30వ తేదీ అసెంబ్లీ ఎన్నికల సమయానికి పోలింగ్ కేంద్రాలలో సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు సీఐ పేర్కొన్నారు.

ఇంటింటా కాంగ్రెస్ ప్రచారం



పథకాల గురించి వివరిస్తున్న రాజిరెడ్డి

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీ 18వ డివిజన్ హనుమాన్ నగర్ ఏరియాలో గురువారం కాంగ్రెస్ కాలనీ నాయకులు ఇంటింటా తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా వైస్ ప్రెసిడెంట్ మారెల్లి రాజిరెడ్డి గ్యారెంటీ పథకాలకు సంబంధించిన కర పత్రాలను అందించి వాటి గురించి ప్రజలకు వివరించారు. డివిజన్ అధ్యక్షుడు మార్క రాజు, బీసీ సెల్ అధ్యక్షుడు సాదుల శ్రీనివాస్, అక్బర్, రాకేశ్, సారయ్యనాయక్, సంపత్, అవినాష్, రాజేశం, సతీశ్, ఉదయ్, అజయ్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

✦ఏరియర్స్ వెంటనే చెల్లించాలి

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం ప్రాజెక్టు కాంట్రాక్టు కార్మికులకు చెల్లించాల్సిన ఏరియర్స్ వెంటనే చెల్లించాలని రామగుండం రీజియన్ కాంట్రాక్టు వర్కర్స్ అండ్ కన్‌స్ట్రక్షన్ లేబర్ యూనియన్ (ఐఎన్టీయూసీ) ప్రధాన కార్యదర్శి భూమల్ల చందర్ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఇటీవల అలవెన్సు ఒప్పందం కుదరడం శుభపరిణామమని, కాంట్రాక్టు కార్మికులకు చెల్లించాల్సిన ఏరియర్స్‌ను దసరా పండుగకు ముందు చెల్లించాలని కోరారు.

✦గర్రెపల్లిలో వాలీబాల్ పోటీలు

సుల్తానాబాద్‌రూరల్: సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామంలో సుల్తానాబాద్ జోన్ వాలీబాల్ పోటీలను గురువారం జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించారు. అండర్ 14, 17 బాలబాలికలకు ఎస్‌జీఎఫ్ఐ జోనల్‌స్థాయి వాలీబాల్, అథ్లెటిక్స్ విభాగాలతో క్రీడలను నిర్వహించారు.

✦బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

పెద్దపల్లిరూరల్: నియోజకవర్గ పరిధిలోని ఎలిగేడు మండలం లాలపల్లె, ర్యాకల్‌దేవ్‌పల్లికి చెందిన పలువురు నాయకులు గురువారం పెద్దపల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఆయా గ్రామాలకు చెందిన నాయకులు మల్లారెడ్డి, కిషన్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, సంజీవరెడ్డి, మల్లేశ్, అజయ్‌రెడ్డి, లచ్చయ్య, సాగర్‌రెడ్డి తదితరులకు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

✦కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 18 మంది లబ్ధిదారులకు గురువారం అంతర్గాం తహసీల్దార్ పనకంటి రామ్మోహన్‌రావు కల్యాణలక్ష్మి చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ బాలసాని శ్రీనివాస్, ఆర్ఐ రాజేందర్‌రెడ్డి, శ్రీధర్, మహేశ్ ఉన్నారు.

✦ట్రాఫిక్‌పై అవగాహన

గోదావరిఖనిటౌన్: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం రామగుండం ట్రాఫిక్ ఏసీపీ నరసింహులు కళాశాల విద్యార్థులకు ట్రాఫిక్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ నియమ నిబంధనలు విద్యార్థులకు వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఖాజా జహీర్ అహ్మద్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

✦రాజీనామా బాటలో వైస్ ఎంపీపీ?

ఎలిగేడు: కొంత కాలంగా రాజకీయాలకు దూరంగా ఉంటున్న ఎలిగేడు వైస్ ఎంపీపీ బుర్ర వీరస్వామిగౌడ్ బీఆర్ఎస్ పార్టీకి, తన పదవికి రాజీనామా చేసే యోచనలో ఉన్నట్లు సమచారం. వీరస్వామిగౌడ్ రెండు రోజుల క్రితం ఎలిగేడులో తన అనుచరులతో చర్చించినట్లు సమాచారం. తన రాజకీయ భవిష్యత్‌పై ముఖ్యనాయకులు, కార్యకర్తలతో చర్చించి రెండు, మూడురోజుల్లో నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిసింది.

✦దోమల నివారణకు ఫాగింగ్

ఫెర్టిలైజర్‌సిటీ: సీజనల్ వ్యాధులు, డెంగ్యూ, మలేరియా కోరలు చేస్తున్న నేపథ్యంలో దోమల నివారణకు రామగుండం కార్పొరేషన్ ఆధ్వర్యంలో గురువారం రామగుండం కార్పొరేషన్ 39వ డివిజన్ గౌతమినగర్, మాతంగికాలనీ, ప్రగతినగర్‌లో ఫాగింగ్ చేశారు. డివిజన్‌లోని ప్రజలు డెంగ్యూ, మలేరియా బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని నీటి నిల్వ ప్రాంతాలను గుర్తించి వారంలో ఒకరోజు డ్రైడే పాటించాలని అధికారులు కోరారు. కార్యక్రమంలో శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ ఆడెపు శ్రీనివాస్, కె.లింగమూర్తి, విజయ్, రాజ్‌కుమార్, కుమార్, జావిద్, దేవేందర్, గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ బీసీ సెల్ అధికార ప్రతినిధిగా మల్లేశం



జ్యోతినగర్: బీఆర్ఎస్ రామగుండం కార్పొరేషన్ బీసీ సెల్ అధికార ప్రతినిధిగా సీనియర్ ఉద్యమ నాయకుడు వొల్లాల మల్లేశంను నియమించారు. జిల్లా అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ నియామక గురువారం ఉత్తర్వులు అందించారు.

హక్కులు, చట్టాల గురించి తెలుసుకోవాలి



బహుమతి అందజేస్తున్న కవిత

సుల్తానాబాద్‌రూరల్: సమాజంలో బాలికలు, మహిళలపై జరుగుతున్న అఘాత్యాలను ఎదిరించాలంటే హక్కులు, చట్టాల గురించి తెలుసుకోవాలని గర్ల్స్ చైల్డ్ డెవలప్‌మెంట్ అధికారి కవిత అన్నారు. సుల్తానాబాద్ మండలం భూపతిపూర్‌లోని కస్తూర్బా బాలికల విద్యాలయం, కళాశాలలో అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని గురువారం జిల్లా సంక్షేమశాఖ అధికారి ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థినులకు ఆటల పోటీలు, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గెలిచిన విద్యార్థులకు బహుమతి అందించారు. కార్యక్రమంలో బీఆర్‌బీసీ సుగుణ, ప్రిన్సిపాల్ స్వప్న, డీసీపీవో కమలాకర్, చైల్డ్‌లైన్ కోఆర్డినేటర్ ఉమ, సఖి కోఆర్డినేటర్ స్వప్న ఉన్నారు.

నామమాత్రంగా సర్వసభ్య సమావేశం



ప్రశ్నిస్తున్న ఎంపీటీసీ మహేశ్

రామగిరి: మూడునెలలకు ఒకసారి నిర్వహించే మండల సర్వసభ్య సమావేశం నామమాత్రంగా సాగింది. ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఎంపీపీ ఆరెల్లి దేవక్క అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. కాగా సర్పంచ్‌లు ఎవరూ హాజరుకాలేదు. కేవలం ముగ్గురు ఎంపీటీసీలు హాజరయ్యారు. పన్నూర్ ఎంపీటీసీ-1 చిందం మహేశ్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు 24 గంటలు విద్యుత్ అందిస్తున్నామని చెప్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదన్నారు. ఐకేపీ కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోళ్లలో రైతులకు డబ్బులు తక్కువగా జమయ్యాయని తెలిపారు. ఆర్అండ్ఆర్ కాలనీకి సంబంధించిన డ్రైనేజీ నీరు గ్రామంలోకి వస్తోందని, గ్రామంలోకి రాకుండా చూడాలని కోరారు. పన్నూర్ ఎంపీటీసీ-2 కొప్పుల గణపతి అనుమతి లేని లేఅవుట్ల విక్రయంతో ప్రజలు నష్టపోతున్నారని, వాటిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపీపీ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ఉన్నందున ఎలాంటి తీర్మానాలు చేయరాదని అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి అభివృద్ధికి పాటుపాడలన్నారు. జెడ్పీటీసీ మ్యాదరబోయిన శారద, తహసీల్దార్ రాంచందర్‌రావు, ఎంపీడీవో రమేశ్, ఎంపీవో కాటం భాస్కర్, అధికారులు పాల్గొన్నారు.

బతుకమ్మ ఆడే ప్రాంతాలను శుభ్రం చేయండి



సమీక్షిస్తున్న మున్సిపల్ కమిషనర్ నాగేశ్వర్

కోల్‌సిటీ: మహిళలు బతుకమ్మ ఆడే ప్రాంతాలను వెంటనే శుభ్రం చేయించాలని శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు, సూపర్‌వైజర్లను రామగుండం నగరపాలక సంస్థ కమిషనర్ సీహెచ్.నాగేశ్వర్ ఆదేశించారు. గురువారం సాయంత్రం బతుకమ్మ ఏర్పాట్లపై సమీక్షించారు. పిచ్చి మొక్కలను తొలగించడం, బతుకమ్మ ఆడుకోవడానికి అనువుగా ఉండేలా చదును చేయించాలని, విద్యుత్ లైట్లను కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే ఎన్నికల కోడ్‌ను దృష్టిలో పెట్టుకొని విధులు నిర్వహించాలని, 12 జోన్లలో ఫ్లెక్సీలు, బ్యానర్లు, వాల్ రైటింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సూపరింటెండెంట్ మనోహర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు శ్యాంసుందర్, నాగభూషణం, సునీల్ పాల్గొన్నారు.

ప్రజల చూపు కాంగ్రెస్ వైపు



విజయరమణారావుకు బొట్టు పెడ్తున్న మహిళ

కాల్వశ్రీరాంపూర్: పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గ ప్రజలంతా కాంగ్రెస్ వైపే చూస్తున్నారని కాంగ్రెస్ పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి విజయరమణారావు అన్నారు. మండలంలోని లక్ష్మీపురం, రాయపేట గ్రామాల్లో గురువారం ఇంటింటా ప్రచారంలో నిర్వహించారు. మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య, నాయకులు మునీర్, ఇంద్రకరణ్‌రెడ్డి, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అరాచక పాలనను నియంత్రిద్దాం

పెద్దపల్లిరూరల్: సీఎం కేసీఆర్ సాగిస్తున్న అరాచక పాలనను నియతింత్రేందుకు ప్రజలంతా సమాయత్తమయ్యారని మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. పెద్దపల్లి మండలం సబ్బితం గ్రామానికి చెందిన గాజుల సతీశ్, రవీందర్, వాసుల, సారయ్య, అనిల్, రాము, రామస్వామి, తిరుపతి, కుమార్, ప్రశాంత్, శ్రీనివాస్, సంపత్, కొమురయ్య, బుచ్చయ్య తదితరులు గురువారం విజయరమణారావు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి నియంతపాలనకు చరమగీతం పాడాలన్నారు. మాజీ సర్పంచ్ చంద శంకర్ తదితరులు ఉన్నారు.

ఏనుగు గుర్తుకు ఓటువేసి గెలిపించాలి



ఇంటింటి ప్రచారంలో దాసరి ఉష

కాల్వశ్రీరాంపూర్: ఏనుగు గుర్తుకు ఓటేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఎస్పీ పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి పెద్దపల్లి దాసరి ఉష ఓటర్లను అభ్యర్థించారు. మండలంలోని మొట్లపల్లిలో గురువారం ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. పార్టీ జిల్లా నాయకులు రియాజ్, మండల అధ్యక్షుడు రవికుమార్, మహిళా అధ్యక్షురాలు శారద, కిరణ్, మేర్గవేన సంపత్ పాల్గొన్నారు.

బీఎస్పీని ఆదరించాలి

పెద్దపల్లిరూరల్: ప్రజలంతా వచ్చే ఎన్నికల్లో ఆయా పార్టీలకు గుణపాఠం చెప్పి బీఎస్పీని ఆదరించాలని పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి ఉష కోరారు. పెద్దపల్లి మండలం గోపయ్యపల్లి, జూలపల్లి, కుమ్మరికుంటకు చెందిన ఓదెలుయాదవ్, బుచ్చయ్య, రాజేశ్, రాకేశ్, రాజయ్య, రమేశ్, లక్ష్మణ్‌తో పాటు పలువురు నాయకులు గురువారం బీఎస్పీలో చేరారు. వారందరికీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నాయకులు అరుణ, అఖిల, అజీం, రమేశ్ ఉన్నారు.

నియామకం

✦కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా అజయ్‌పాల్‌రెడ్డి

ధర్మారం: మండలంలోని నర్సింగాపూర్ గ్రామానికి చెందిన పత్తిపాక ఎంపీటీసీ బద్దం అజయ్‌పాల్‌రెడ్డిని కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించారు.

✦జిల్లా ఉపాధ్యక్షునిగా తిరుపతిరెడ్డి

ధర్మారం: మండలంలోని బొమ్మారెడ్డిపల్లి మాజీ ఎంపీటీసీ గాగిరెడ్డి తిరుపతిరెడ్డిని పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఠాకూర్ మక్కాన్‌సింగ్ ఉత్తర్వులు జారీచేశారు.

కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఇంద్రకరణ్‌రెడ్డి

కాల్వశ్రీరాంపూర్: జిల్లా ప్రధాన కార్యదర్శిగా కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన పులి ఇంద్రకరణ్ రెడ్డిని నియమిస్తూ టీపీసీసీ వర్కింగ్ ప్రసిడెంట్ రేవంత్‌రెడ్డి ఉత్తర్వులు ఇచ్చినట్లు జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఒక ప్రకటనలో తెలిపారు.

✦పట్టణ అధ్యక్షుడిగా శ్రీనివాస్

గోదావరిఖని: కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడిగా తిప్పారపు శ్రీనివాస్‌ను గురువారం నియమించారు. ఏఐటీసీసీ కార్యదర్శి శ్రీనివాస్, డీసీసీ అధ్యక్షుడు రాజ్‌ఠాకూర్ ఆదేశాల మేరకు కార్పొరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేశ్ నియామక పత్రాన్ని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు చేతులమీదుగా అందించారు.

✦మైనార్టీ పట్టణ అధ్యక్షుడిగా ఫరూక్

సుల్తానాబాద్: పట్టణంలోని గడి మహల్‌కు చెందిన ఫరూక్‌ను కాంగ్రెస్ మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడిగా నియమించినట్లుగా మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు అక్బర్, పీసీసీ ఉపాధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే చింతకుంగట విజయరమణారావు తెలిపారు.

✦కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శిగా రవి

గోదావరిఖని: కాంగ్రెస్ రామగుండం ప్రధాన కార్యదర్శిగా ఆడెపు రవిని గురువారం నియమించారు. ఈ మేరకు నియామక పత్రాన్ని డీసీసీ అధ్యక్షుడు ఎంఎస్ రాజ్‌ఠాకూర్ అందజేశారు.

అంబేద్కర్ యూత్ కమిటీ ఎన్నిక

ముత్తారం: మండలంలోని ఖమ్మంపల్లిలో అంబేద్కర్ యూత్ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బూడిద శేఖర్, ఉపాధ్యక్షుడిగా మంథని కుమార్, ప్రధాన కార్యదర్శి మంథని పెద్ద కుమార్, కార్యదర్శి కందికొండ సంతోష్, కోశాధికారి మంథని దిలీప్, సలహాదారులుగా మర్రి బానేష్, తాండ్ర మధూకర్, దాసారపు ప్రశాంత్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మాజీ అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు తాండ్ర మధూకర్, మంథని సంతోష్ ఆధ్వర్యంలో ఎన్నికలు జరిగాయి. కార్యక్రమంలో మంథని రాజు, నక్క సాగర్, బూడిద మహేశ్, వంశీ, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా నిర్మిస్తున్న గోడ కూల్చివేత

కోల్‌సిటీ: గోదావరిఖనిలో ఓ స్థల వివాదం కోర్టు విచారణలో ఉండగా, అక్రమంగా నిర్మించిన గోడను గురువారం రామగుండం నగరపాలక సంస్థ టౌన్‌ప్లానింగ్ విభాగం అధికారులు కూల్చివేశారు. స్థానిక 26వ డివిజన్ మార్కండేయ కాలనీ శివాలయం సమీపంలోని ఖాళీ స్థలం వివాదం హైకోర్టు విచారణలో ఉండగా, కొందరు వ్యక్తులు అక్రమంగా గోడ నిర్మిస్తున్నారని కమిషనర్ దృష్టికి వచ్చింది. దీంతో కమిషనర్ టౌన్‌ప్లానింగ్ విభాగం అధికారులకు ఆదేశాలు జారీ చేయగా టౌన్ ప్లానింగ్ విభాగం అధికారి తిరుపతమ్మ సిబ్బందితో అక్రమ నిర్మాణాన్ని కూల్చివేయించారు.